
# విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టిపెట్టిన 'నారాయణ'

**హైదరాబాద్, 18 జూలై 2024:**

40 ఏళ్ళ సుధీర్ఘ విద్యా ప్రస్థానంలో లక్షలాది విద్యార్థుల కలలను సాకారం చేసిన నారాయణ, ఇప్పుడు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపైనే ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టింది. కేవలం చదువే కాకుండా విద్యార్థులకు ఎదురయ్యే మానసిక సమస్యలను సమర్థవంతంగా అధిగమించేలా చర్యలు చేపట్టింది. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎలా నడచుకోవాలి ? వారి మానసిక ఆరోగ్యాన్ని దృఢంగా ఎలా తీర్చిదిద్దాలి ? అనే అంశాలపై నిపుణులచే లోతుగా చర్చించి అవసరమైన సలహాలు, సూచనలతో యూట్యూబ్ వేదికగా మొదటి సీజన్‌లో మొదటి ఎపిసోడ్‌ను గైడ్‌కాస్ట్ పేరుతో రిలీజ్ చేసింది నారాయణ. దీనిలో భాగంగా విద్యార్థుల మానసిక స్థితి, దానిపై ప్రభావం చూపే అంశాల గురించి లోతుగా చర్చించి వాటిని అధిగమించేందుకు విలువైన సలహాలు, సూచనలు అందించటం జరిగింది. అంతే కాకుండా విద్యార్థి రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నిపుణుల సూచనలు అందించటం జరిగింది.




విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి నారాయణ దిశా కార్యక్రమాన్ని ప్రారంభించింది, 2017లో (శ్రీమతి విజయలక్ష్మి నేతృత్వంలో మొదలైన ఈ కార్యక్రమం గణనీయమైన సేవలు అందిస్తోంది. 100 మందికి పైగా మనస్తత్వ వేత్తలతో, 283 పాఠశాలలు మరియు 279 కళాశాలల్లో దిశ సేవలు అందించింది. సంవత్సరానికి 3,500 లకు పైగా విద్యార్థులతో ముఖాముఖి చర్చలు నిర్వహించింది. గత సంవత్సరం 800,000 మంది విద్యార్థులకు మద్దతుగా నిలిచింది. సుమారు 15,000 మందికి వ్యక్తిగతంగా సేవలు అందించింది.

నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి.సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విద్యా ప్రమాణాల్లో విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు "నారాయణలో పిల్లల అకడమిక్ పనితీరు ఎంత ముఖ్యమూ వారి మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం అని నమ్ముతున్నామని తెలిపారు. గైడ్‌కాస్ట్ అనేది ప్రతి విద్యార్థికి విద్యా పరంగానే కాకుండా వ్యక్తిగతంగా మానసిక పరిణతికి, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించటంలో ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు. మరో డైరెక్టర్ శ్రీమతి శరణి నారాయణ మాట్లాడుతూ "ఈ గైడ్‌కాస్ట్ అనేక రకాల అంశాలను గురించి అనేక కోణాల్లో చర్చించటం జరుగుతోందన్నారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఉండవలలసిన సంబంధ బాంధవ్యాలు, భావోద్వేగ సమయంలో అందించాల్సిన మద్దతు, డిపెండెన్సీ, ఆందోళన వంటి మొదలైన అంశాలను కవర్ చేస్తుందన్నారు, అలాగే రాబోయే ఎపిసోడ్‌లలో వివిధ అంశాలను కవర్ చేయటం జరుగుతుందన్నారు. ఈ గైడ్‌కాస్ట్ తల్లిదండ్రులకు, పిల్లలకు మధ్య వారధిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ విధిగా ఈ గైడ్‌కాస్ట్‌ని విని ఆచరించాలని సూచించారు.






## సత్తా చాటిన పారా అథ్లెట్స్

◆ 16 పతకాలు కైవశం

**హైదరాబాద్, జూలై 2024:**

ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శిక్షణ పొందిన నవోదయ విద్యాలయ సమితి పారా అథ్లెట్స్ సత్తా చాటారు. బెంగళూరులోని శ్రీ కంఠీరవ స్టేడియంలో జరిగిన 13వ జాతీయ జూనియర్, సబ్ జూనియర్ పారా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 16 పతకాలు సాధించారు. ఈ ఈవెంట్ జూలై 15 నుంచి 17వ తేదీ వరకు జరిగాయి. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ (జేఎన్వీ) సహకారంతో ఆదిత్య మెహతా ఫౌండేషన్‌లో శిక్షణ పొందారు. వీరు ఎక్సలెన్స్ జేఎన్వీ రంగారెడ్డి సెంటర్‌లో ఉంటున్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్‌కు చెందిన ఇన్ఫినిటీ పారాస్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.

ఈ సందర్భంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్ కోచ్, వ్యవస్థాపకుడు ఆదిత్య మెహతా మాట్లాడుతూ ఈ విజయం అపూర్వమైనదన్నారు. యువ పారా-అథ్లెట్ల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ పారాథ్లెట్‌లను గుర్తించి.. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించేందుకు అవసరమైన వనరులు, శిక్షణను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. ఇప్పటివరకు సాధించిన పురోగతిపై గర్వంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామని తెలిపారు.


ఆదిత్య మెహతా ఫౌండేషన్ శ్రేయోభిలాషులు, స్పాన్సర్‌లు - యూఎస్టీ, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, జీఎంఎంసీఓ, ఎన్ఎండీసీ, ముద్రా ట్రస్ట్, నిర్మాణ్, ఆల్కాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిగ్ బాస్ ఓటీటీ 3లో నోరు జారిన లవ్‌కేష్

◆ సాయి కేతన్ రావు తల్లిపై దుర్భాషలు

◆ బూతులు సరికాదంటూ నేటిజన్స్ విమర్శలు

**హైదరాబాద్, జూలై 2024:**

బిగ్ బాస్ ఓటీటీ 3లో లవ్‌కేష్ కటారియా నోరు జారారు. సాయి కేతన్ రావు తల్లిపై దుర్భాషలాడారు. ఇది తట్టుకోలేక సాయి కేతన్ రావు కోపానికి గురయ్యారు. దీంతో ఒక్కసారిగా హౌస్‌లో ఘర్షణ వాతావరణం నెలకొంది. రీసెంట్ ఎపిసోడ్‌లో ఒక రొటీన్ టాస్క్‌లో ఈ నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇది వీక్షకులు, అభిమానుల మధ్య తీవ్రమైన చర్చకు దారితీసింది. సాయి కేతన్ రావు తల్లిని ఉద్దేశించి లవకేష్ కటారియా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఎవరూ హర్షించడం లేదు. అవమానకర వ్యాఖ్యలతో సాయి కేతన్ రావు కదిలిపోయారు. కుటుంబంతో ముఖ్యంగా తల్లితో తనకు ఉన్న అనుబంధాన్ని ఇది వెల్లడి చేసింది. ఆయన ప్రతిచర్య వ్యక్తిగత బాధను మాత్రమే కాకుండా.. తన ప్రియమైన వారి పట్ల తనకున్న ప్రేమను తెలియజేసింది. ఒక టాస్క్ మధ్య వాగ్వాదం చిలికి చిలికి గాలివానలా మారింది. లవ్‌కేష చేసిన తప్పు బిగ్ బాస్ హౌస్‌లోనూ సోషల్ మీడియా వేదికపైనా విమర్శకులకు గురయ్యింది. లవ్‌కేష ప్రవర్తన పట్ల వీక్షకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులపై ఇటువంటి వ్యాఖ్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఉద్రిక్త వాతావరణం ఉన్నప్పటికీ ఈ పరిస్థితిపై సాయి కేతన్ రావు స్పందించిన తీరుపై అభిమానులు, వీక్షకుల నుంచి విపరీతమైన మద్దతు లభించింది. మాటలతో దాడి గౌరవంగా చేయడం, అది కూడా తల్లి పట్ల ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంతో ప్రశంసలు లభిస్తున్నాయి. సాయి కేతన్ రావుకి సంఘీభావం తెలుపుతూ సోషల్ మీడియాలో సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. వీక్షకులు ఆయనకు మద్దతుగా ర్యాలీ చేయడంతో హ్యాష్‌ట్యాగ్‌లు విస్తృతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ వివాదం రియాలిటీ టీవీ షోలలో గౌరవప్రదమైన ప్రవర్తనపై విస్తృత చర్చకు దారితీసింది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సంయమనంతో వ్యవహరించాలని, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని తెలుపుతున్నారు. ఈ విషయంలో సాయి కేతన్ రావుకు అపూర్వమైన మద్దతు లభించింది.

ఇంతలో బిగ్ బాస్ హౌస్‌లో విశాల్ (కంటెస్టెంట్, లవ్ స్నేహితుడు) లవ్‌కేష్ తప్పు చేశాడని అంగీకరించారు. దీని గురించి లవ్‌కేష్ కు వివరించారు. మరుసటి రోజు ఉదయం లవ్‌కేష్ సాయి కేతన్‌కి క్షమాపణ చెప్పారు. కానీ సాయి మాట్లాడటానికి నిరాకరించారు. వారిద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి హౌస్‌మేట్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక బయట ఉన్న వ్యక్తులు సోషల్ మీడియాలో సాయి కేతన్‌ను అవమానకరమైన వ్యాఖ్యలతో అనవసరంగా చాలా పెద్దది చేస్తున్నారు.